ప్రజాశక్తి
బుధవారం 19 జులై 2023
5
విజయనగరం

తెర్లాం మండలంలో ఏనుగుల సంచారం

ప్రజాశక్తి-బాడంగి

తెర్లాం మండలంలో ఏనుగుల గుంపు సంచరిస్తోంది. మంగళ వారం అంట్లవర, ఆమిటి, తమ్మయ్యవలస, రంగప్పవలస గ్రామాల పరిధిలో 8 ఏనుగులు సంచరించాయి. పార్వతీపురం మన్యం జిల్లా నుంచి విజయనగరం జిల్లాలోకి ప్రవేశించినట్లు రేంజర్ అప్పలరాజు తెలిపారు. పొలం పనులకు వెళ్లేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

తోటల్లో సంచరిస్తున్న ఏనుగుల గుంపు

వర్షాల్లేక సరిగ్గా నాటని వరి ఆకు

ఇప్పటికీ అరకొరే

కొద్ది రోజులుగా వాతావరణం పూర్తిగా చల్లబడింది. మూడు రోజులుగా జిల్లాలో వర్షాలు కూడా కురుస్తున్నాయి. కానీ, జూన్, జులైలో నమోదైన లోటు వర్షపాతం వల్ల నేటికీ వరినారు పూర్తిస్థాయిలో వేయలేని పరిస్థితి దాపురించింది. గత ఏడాదితో పోల్చినా నారు పోత తక్కువగానే ఉంది. మరోవైపు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నారు ముడులు సిద్ధం చేసుకునే దశలో కొందరు, ఇప్పటికే ఎలాగోలా తయారు చేసిన వారు నారు పోతకు సిద్ధమవుతున్నవారు మరికొందరు కనిపిస్తున్నారు. మొత్తానికి వాతావరణంలో జరిగిన మార్పుతో జిల్లాలో రైతులంతా పొలం పనుల్లో నిమగ్నమయ్యారు.

వెంటాడిన వర్షాభావం ● ప్రస్తుత వర్షాలకు ముందుకు సాగుతున్న రైతన్న

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

జిల్లాలో సాధారణంగా జూన్ రెండో వారం నుంచే ఖరీఫ్ సీజన్ ప్రారంభమౌతుంది. ఈ ఏడాది రుతుపవనాలు జులై మొదటివారం వరకు రుతుపవనాలు జిల్లాను తాకలేదు. గడిచిన వారంలో కురిసిన వర్షాలకు అక్కడక్కడ వరినారుపోతలు ప్రారంభమయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే వర్షపాతంతోపాటు వరినాట్లు కూడా తక్కువగానే కనిపిస్తున్నాయి. ఇక వర్షపాతాన్ని పరిశీలిస్తే సీజన్ ప్రారంభం నుంచి (జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు) 216.6 మిల్లీ మీటర్లు సాధారణ వర్షపాతం కాగా 190.3 మి.మీ వర్షపాతం మాత్రమే నమోదైంది. దీన్ని బట్టి ఇప్పటికీ 12.1 మి.మీ లోటు ఉంది. జులైలో అయితే 51.9 మి.మీ లోటు వర్షపాతం నమోదైంది. మరోవైపు ఆండ్ర, తాడిపూడి తదితర జలాశయాల్లో కూడా నీటి నిల్వలు సీజన్‌కు తగ్గట్టుగా లేవు.

ఈ ఏడాది జిల్లాలో ఖరీఫ్ పంటలన్నీ కలిపి 3,13,465 ఎకరాల్లో సాగవుతాయని అధికారులు అంచనా వేశారు. ఇందులో అత్యధికంగా 2,25,637 ఎకరాల్లో వరి సాగుకావాల్సి ఉంది. కానీ, ఇప్పటి వరకు కేవలం 9250 ఎకరాల్లో మాత్రమే రైతులు వరినారు పోశారని వ్యవసాయ శాఖ అధికారులు ధ్రువీకరిస్తున్నారు. ఈ నారు కేవలం 1,85,055 ఎకరాలకు మాత్రమే సరిపోతుంది. గత ఏడాది ఇదే సమయానికి 10,837 ఎకరాల్లో వరినారు పోశారు. వ్యవసాయ శాఖ లెక్కల ప్రకారం 2,16,750 ఎకరాలకు సరిపడినంత. దీన్నిబట్టి గత ఏడాదితో పోల్చినా ఇంకా 25వేల ఎకరాలకు సరిపడిన నారుపోత తక్కువగానే ఉంది. రుతుపవనాలు సకాలంలో వచ్చి, వర్షాలు అనుకూలంగా కురిస్తే ఈ సమయానికి నారుపోత పూర్తయ్యేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నారుపోతలో విజయనగరం వ్యవసాయ శాఖ సబ్-డివిజన్ బాగా వెనుకబడి ఉంది. అత్యల్పంగా డెంకాడ మండలంలో 25 ఎకరాలు, భోగాపురంలో 27 ఎకరాలు, విజయనగరంలో 30 ఎకరాలు, కొత్తవలసలో 42 ఎకరాలు, పూసపాటిరేగలో 75 ఎకరాల్లో నారువేశారు. అత్యధికంగా సంతకవిటి మండలంలో 1505 ఎకరాల్లో, బొబ్బిలిలో 980 ఎకరాలు, తెర్లాంలో 877 ఎకరాల్లో, నెల్లిమర్ల

నారుపోతకు సిద్ధం చేసి వదిలేసిన పొలం

మండలంలో 367.5 ఎకరాల్లో, గజపతినగరం మండలంలో 352.5 ఎకరాల్లో, వరి నారుపోత నమోదైంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నారుపోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. మరో వారం రోజులు వర్షాలు అనుకూలిస్తే పూర్తిస్థాయిలో నారు వేసే అవకాశం ఉంటుందని రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

డిఎంహెచ్ఒ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఆశాలు

బెదిరింపులను, వర్షాన్ని లెక్క చేయకుండా

కదంతొక్కిన ఆశాలు

ఓ వైపు జోరువాన.. మరోవైపు ధర్నాకు వెళ్లొద్దని అధికారులు నుంచి ఫోన్ల ద్వారా ఒత్తిళ్లు.. ఇవేవీ ఆశావర్కర్ల సంకల్పాన్ని ఆపలేకపోయాయి. తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ఆశావర్కర్లు తరలివచ్చారు. డిఎంహెచ్ఒ కార్యాలయం వద్ద కదంతొక్కారు. బోరున వర్షం కురుస్తున్నా గొడుగులు పట్టుకుని మరీ మొక్కవోని దీక్షతో ధర్నాకు దిగారు. తమ డిమాండ్లను నెరవేర్చకుంటే తీవ్ర ప్రతిఘటన తప్పదని ప్రభుత్వానికి హెచ్చరిక పంపారు.

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఆశావర్కర్ల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం డిఎంహెచ్ఒ కార్యాలయం వద్ద ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన ధర్నా చేపట్టారు. ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తున్నా గొడుగులు పట్టుకుని మరీ జిల్లా నలుమూలల నుంచి ఆశావర్కర్లు తరలివచ్చారు. ధర్నాను ఉద్దేశించి ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుధారాణి మాట్లాడారు. ఆశావర్కర్లపై పనిభారాన్ని తగ్గించాలని, సంబంధం లేని పనులు చేయించరాదని డిమాండ్ చేశారు. ఆశావర్కర్లకు ఆన్‌లైన్ వర్క్ భారాన్ని తగ్గించాలన్నారు. అధికారుల బెదిరింపులు, వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన సెల్‌ఫోన్స్, 4జి సిమ్‌కార్డులు ఇచ్చి, శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్స్ వెంటనే అమలు చేయాలని, సచివాలయాలు, సబ్ సెంటర్లలో ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు కూర్చోబెట్టడం ఆపాలన్నారు. రిజిస్టర్లో ప్రతిరోజూ సంతకాలు చేయించడం నిలిపేయాలని కోరారు. పిహెచ్‌సికి పిలిపించిన ప్రతి సందర్భంలోనూ టిఎ, డిఎలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లాలో ఇద్దరు, రాష్ట్రంలో వందల మంది ఆశావర్కర్లు పని ఒత్తిడి కారణంగా మరణించారని, వారి కుటుంబంలో ఒకరికి చొప్పున ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ధర్నా వద్దకు వచ్చిన డిఎంహెచ్ఒ భాస్కరరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు మహాలక్ష్మి, పద్మ, గౌస్య, మహాలక్ష్మి, శాంతమ్మ, శశికళ, పద్మ, దేవి, అప్పలకొండ, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

19,198 మందికి జగనన్న తోడు

లబ్ధిదారుల ఖాతాల్లో రూ 20.67 కోట్లు జమ

ప్రజాశక్తి-విజయనగరం

చిరువ్యాపారులకు చేయూతనందించడానికి జగనన్న తోడు ఏడో విడతలో జిల్లాకు చెందిన 19,198 మంది ఖాతాల్లో రూ.20.67 కోట్లు జమయ్యాయి. సిఎం జగన్ మోహన్ రెడ్డి మంగళవారం సిఎం క్యాంప్ కార్యాలయం నుండి లబ్ధిదారుల ఖాతాల్లో ఆ నిధులను జమ చేశారు. జగనన్న తోడు ఐదో విడత వడ్డీ రాయితీని 13,936 మందికి జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్సీ సురేష్‌బాబు పాల్గొని వీక్షించారు. అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వేదిక వద్ద చిరువ్యాపారులు చిరుధాన్యాలతో చేసిన తినుబండారాలు, వస్త్రాలను, చేతివృత్తులతో చేసిన వస్తువులు తదితర ఉత్పత్తులను ప్రదర్శించారు. వీటిని కలెక్టర్ సందర్శించి మహిళలతో మాట్లాడారు.

ప్రభుత్వం జగనన్న తోడు ద్వారా చిరు వ్యాపారులకు ఆర్థిక భరోసా ఇచ్చే క్రమంలో అండగా నిలవడమే కాకుండా, సకాలంలో చెల్లించిన వారికి వడ్డీ రాయితీ నేరుగా జమచేసినట్లు తెలిపారు. తిరిగి చెల్లించే శాతం జిల్లాలో పెరగాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, లయ యాదవ్, డిఆర్‌డిఎ పీడీ కల్యాణ చక్రవర్తి, మెప్మా పీడీ సుధాకర్, జిఎస్‌డబ్ల్యు కోఆర్డినేటర్ నిర్మలాదేవి, డిపిఎం రవి పాల్గొన్నారు.

జెఎన్‌టియులో సెమినార్

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

జెఎన్‌టియులో లెర్నింగ్ స్కిల్స్‌పై మంగళవారం ఏర్పాటుచేసిన సెమినార్‌ను వైస్ ఛాన్సలర్ ఎన్.వెంకట్ సుబ్బయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌ఇపి అమలుకు 9 నెలలు ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు సెమినార్ నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థుల్లో స్కిల్స్ అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలపై పలువురు అధ్యాపకులు వివరించారు.

అగ్నివీర్‌కు సర్వం సిద్ధం

- 20 నుంచి ర్యాలీ ప్రారంభం
- ఏర్పాట్లు పూర్తి
- నేటి రాత్రికే అభ్యర్థుల హాజరు
- రోజుకు వెయ్యి మందికి అనుమతి
- 13 జిల్లాల నుంచి అభ్యర్థుల రాక

ఏర్పాట్లు చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

అగ్నివీర్ ర్యాలీకి సర్వం సిద్ధమైంది. అగ్నిపథ్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ విజయనగరంలో తలపెట్టిన విషయం విదితమే. ఈ నెల 20న తెల్లవారుజాము నుంచే స్థానిక పోలీసు శిక్షణ కళాశాల మైదానంలో ఎంపిక ప్రక్రియ ప్రారంభం కానుంది. శ్రీకాకుళం నుంచి కృష్ణా వరకు మొత్తం 13 జిల్లాల నుంచీ సుమారు 10 వేల మంది యువకులు ఈ ర్యాలీకి హాజరు కానున్నారు. ఇందుకనుగుణంగా అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కలెక్టర్ నాగలక్ష్మి స్పష్టం చేశారు. ఆగస్టు 2 వరకు మొత్తం 14రోజులపాటు ఆర్మీ రిక్రూట్‌మెంట్ కొనసాగనుంది.

మొదటి రోజు హాజరు కావాల్సిన అభ్యర్థులు 19వ తేదీ అర్ధరాత్రి 12 గంటలకల్లా పిటిసి గ్రౌండ్‌వద్ద సిద్ధంగా ఉండాలని అధికారులు స్పష్టంచేశారు. రాత్రి 12.30 గంటలకు గ్రౌండ్‌లోపలికి అనుమతిస్తారు. ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్న లక్ష్యంతో పలుచోట్ల సిసి కెమెరాలను అమర్చారు. ఆర్మీ ఉన్నతాధికారుల నిఘా, పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారంతో ఫ్లడ్‌లైట్ల వెలుగుల మధ్య ఈ ర్యాలీ నిర్వహించనున్నారు. రాత పరీక్షలో ఉత్తీర్ణులైన వారు మాత్రమే ర్యాలీకి హాజరుకావాలని అధికారులు స్పష్టంచేశారు. ఎంపిక ప్రక్రియ ప్రతిరోజూ రాత్రి 12.30 గంటలకు ప్రారంభం అవుతుంది. రోజుకు వెయ్యి మంది అభ్యర్థులు హాజరయ్యే విధంగా అధికారులు అడ్మిట్ కార్డులను జారీచేశారు.

ఏర్పాట్లు ఇవీ

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెట్విజ్, పిటిసి, పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, రవాణా, వైద్య, డిఆర్‌డిఎ, విద్య, ఆర్ అండ్ బి, విద్యుత్, ఐఅండ్‌పిఆర్ తదితర శాఖలు ఈ ర్యాలీ ఏర్పాట్లలో భాగస్వాములు అయ్యాయి. తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను కల్పించారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని పరేడ్ గ్రౌండ్స్‌లో వాటర్ ప్రూఫ్ టెంట్లను ఏర్పాటు చేస్తున్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే వారు బస చేయడం కోసం యూత్ హాస్టల్, రాజీవ్ స్టేడియంలో నామమాత్రపు రుసుంతో వసతి సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. పరేడ్ గ్రౌండ్‌కు చేరుకొనేందుకు ఆర్‌టిసి కాంప్లెక్స్, రైల్వేస్టేషన్ నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. రాత్రి 12 గంటలకు

సద్వినియోగం చేసుకోండి

రిక్రూట్‌మెంట్ కోసం పటిష్టమైన ఏర్పాట్లను చేశాం. జిల్లాకు చెందిన యువత అధిక సంఖ్యలో ఉద్యోగాలు సాధించాలని ఆశిస్తున్నాం. సాయుధ దళాల్లో చేరాలనుకొనే యువతకు ఈ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ చక్కని అవకాశం. ఇది దేశానికి సేవ చేసేందుకు మంచి అవకాశం. సైనిక దళాల్లో చేరినవారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది.

\- ఎస్.నాగలక్ష్మి, కలెక్టర్, విజయనగరం జిల్లా

ఎంపిక ప్రక్రియ ఇలా

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో భాగంగా తమకు కేటాయించిన నిర్ణీత తేదీకి అవసరమైన సర్టిఫికెట్లను తీసుకొని అభ్యర్థులు 30 నిమిషాల ముందు హాజరు కావాలి. అడ్మిట్ కార్డు, 20 కలర్ పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, ఆధార్, నోటిఫికేషన్‌లో పేర్కొన్న వివిధ సర్టిఫికెట్లను తీసుకురావాలి. అడ్మిట్ కార్డు, బార్‌కోడ్‌ను పరిశీలించి, వెయ్యి మందిని లోపలికి అనుమతిస్తారు. వీరిని రెండు బ్యాచ్‌లుగా విడదీస్తారు. అభ్యర్థులకు ముందుగా ఎత్తు కొలిచి, లోపలికి అనుమతించి, 1.6 కిలోమీటర్ల పరుగుపందెం నిర్వహిస్తారు. విడతకు వంద మంది చొప్పున పరుగు పందెం నిర్వహిస్తారు. ఈ దూరాన్ని ఐదున్నర నిమిషాల్లో పూర్తి చేసినవారికి 60 మార్కులు, 5.45 నిమిషాల్లో, ఆ లోగా పూర్తి చేసినవారికి 48 మార్కులు కేటాయిస్తారు. అంతకంటే సమయం దాటితే అనర్హులవుతారు. ఈ పరుగు పందెంలో ఉత్తీర్ణులైన వారికి మాత్రమే తదుపరి పరీక్షలకు అనుమతిస్తారు. ప్రతి అభ్యర్థి కనీసం 6 పులప్స్ తీయాల్సి ఉంటుంది. 10 పులప్స్ తీస్తే గరిష్టంగా 40 మార్కులు, 9 తీస్తే 33, 8 తీస్తే 27, 7 తీస్తే 21, 6 పులప్స్ తీస్తే 16 మార్కులు వస్తాయి. ఆ తరువాత జిగ్‌జాగ్ నడక, 9 అడుగుల లాంగ్ జంప్ పోటీలు ఉంటాయి. ఈ రెండింటిలో కేవలం ఉత్తీర్ణులైతే సరిపోతుంది. అనంతరం అభ్యర్థులకు మరునాడు ఉదయం సర్టిఫికెట్లను తనిఖీ చేసి, వైద్య పరీక్షల అనంతరం తుదిజాబితా తయారు చేస్తారు. ప్రస్తుతం విస్తృతంగా వర్షాలు కురుస్తుండటంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేస్తున్నారు.

ఎంపిక ప్రక్రియకు హాజరయ్యే అభ్యర్థులు, అన్ని దశల్లోని పరీక్షలను విజయవంతంగా పూర్తి చేస్తే, మరునాడు సాయంత్రం గ్రౌండ్ నుంచి బయటకు వస్తారు. వీరికి అల్పాహారం, భోజనాన్ని కల్పించనున్నట్టు జిల్లా యంత్రాంగం చెబుతోంది.

29న భారత్ బచావో జిల్లా మహాసభ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈ నెల 29న భారత్ బచావో జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ ఎ.కరీం, పి.షణ్ముఖరావు తెలిపారు. స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్దనున్న ప్రజా గ్రంథాలయంలో మంగళవారం భారత్ బచావో జిల్లా మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాసభకు లౌకిక, ప్రజాస్వామ్య, అభ్యుదయవాదులు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం భారత్ బచావో సంఘం ఏర్పాటైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రతినిధులు కె.సోములు, ఎస్.ఎ.అశోక్, అంబేద్కర్, దుర్గారావు పాల్గొన్నారు.

సిమెంట్ రేకులు వితరణ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ నగర్ కాలనీ చెందిన వృద్ధుడు బంగారు పరమేష్‌కు సిమెంట్ రేకులు అందజేశారు. పరమేష్ వృత్తిరీత్యా స్వీపర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయన నివసిస్తున్న పూరిపాక శిథిలావస్థకు చేరుకుంది. మూడు రోజులు కురిసిన వర్షానికి ఇల్లు మొత్తం కారిపోతోంది. ఈ విషయం తెలిసిన వెంటనే విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ ఇల్తామాష్ స్పందించి, బాలి నరేంద్ర, బాలి ప్రతాప్ ఆర్థిక సాయంతో కీర్తిశేషులు బాలి యోగి జ్ఞాపకార్థంగా సిమెంట్ రేకులను వితరణ చేశారు. కార్యక్రమంలో సభ్యులు అశోక్, సాయి, రాయల్ క్యాబ్స్ శరత్, రాము పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల్లో సమస్యలను పరిష్కరించాలి

హౌసింగ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఇళ్ల నిర్మాణాల్లో ఎదురవుతున్న క్షేత్ర స్థాయి ఇబ్బందులను పరిష్కరించాలని నగరపాలక సంస్థ, గృహ నిర్మాణ సంస్థ అధికారులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. ముందుగా డివిజన్లలో గృహ లబ్ధిదారులు సమస్యలను వెల్లడిస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఇప్పటికే గుంకలాం, కొండకరకం ప్రాంతాలలో నిర్మించిన ఇళ్లకు అవసరమైన తాగునీటి సదుపాయాలను కల్పించాలని సూచించారు. గృహ లబ్ధిదారులకు బిల్లుల మంజూరులో జాప్యం జరుగుతుందని కొంతమంది కార్పొరేటర్లు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై సత్వర పరిష్కారం చూపే విధంగా గృహనిర్మాణ సంస్థ అధికారులు చొరవ చూపాలని కోలగట్ల ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అపరిష్కృతం కాని సమస్యలను క్రోడీకరించి ఈ నెల 22న నిర్వహించే నియోజకవర్గస్థాయి సమావేశంలో ఇన్‌ఛార్జి మంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు చెప్పారు. సమావేశంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చు లయా యాదవ్, కమిషనర్ ఆర్.శ్రీరాముల నాయుడు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, కోఆప్షన్ సభ్యులు ఆశపు వేణు, హౌసింగ్ కమిటీ సభ్యులు గాదం మురళి, మారోజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నగరంలోని 32వ డివిజన్లో రూ.47.30 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంగళవారం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపన చేశారు. సిద్ధార్థ నగర్, నరసింహ నగర్, మౌర్య జంక్షన్, నాయుడు కాలనీ ప్రాంతాలలో రహదారులు, కాలువల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వైసిపి జోనల్ ఇన్‌ఛార్జులు రెడ్డి గురుమూర్తి, మారం బాల బ్రహ్మారెడ్డి, నాయకులు భోగాపురపు రవిచంద్ర మాట్లాడుతూ నగర అభివృద్ధికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ఎం.లయయాదవ్, కార్పొరేటర్ భోగాపురపు లక్ష్మి, బొద్దాన అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

కొత్త కుళాయి కనెక్షన్లు ప్రారంభం

నగరంలోని 50వ డివిజన్ గాజులరేగ ప్రాంతంలో ఎన్నో ఏళ్ల నాటి కల సాకారమైంది. రూ.30 లక్షలతో ఏర్పాటు చేసిన కుళాయి కనెక్షన్లను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ పట్టా ఆదిలక్ష్మి, 21వ డివిజన్ కార్పొరేటర్ కంటుభుక్త తవిటిరాజు మాట్లాడుతూ గాజులరేగలోని బసవతారకం కాలనీలో కొళాయిలు లేక ప్రజలు ఇన్నాళ్లూ అల్లాడిపోయారని తెలిపారు. అటువంటి పరిస్థితుల నుండి విముక్తి కలిగించేందుకు డిప్యూటీ స్పీకర్ కోలగట్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు, జోనల్ ఇన్చార్జి బోడసింగి ఈశ్వరరావు, కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ, కనుగుల రాజా తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాల పనులు వేగవంతం

కాంట్రాక్టు సంస్థకు కలెక్టర్ ఆదేశం

పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరం

ప్రభుత్వ వైద్య కళాశాల పనులు వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని కలెక్టర్ నాగలక్ష్మి.. నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై వైద్య విద్యార్థులు వచ్చేలోగా పెండింగ్‌లోని పనులన్నీ పూర్తికావాలన్నారు. అదే సమయంలో పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ లేకుండా చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్య ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గాజులరేగ సమీపంలో నిర్మాణంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవనాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. గత, ప్రస్తుత పర్యటనల సమయానికి పనుల్లో సాధించిన ప్రగతిని తెలుసుకున్నారు. వైద్య కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరే విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు, లేబొరేటరీలు ఏ దశలో ఉన్నదీ పరిశీలించారు. లెక్చర్ హాళ్లు, లేబొరేటరీలు ఈ నెల 25 నాటికి పనులు పూర్తిచేసి సిద్ధం చేస్తామని నిర్మాణ సంస్థ ఎన్‌సిసి మేనేజర్ శ్రీనివాస్ వివరించారు. బోధన సిబ్బంది గదులను 27కు పూర్తిచేస్తామని తెలిపారు. ఫిజియాలజీ, ఎనటమీ గదులు మాత్రమే కొంత పనులు పెండింగ్ ఉన్నాయని, వాటిని కూడా నెలాఖరుకల్లా పూర్తిచేస్తామన్నారు. ప్రస్తుతం నిర్మాణ పనుల్లో 720 మంది కార్మికులు ఉన్నారని, నిర్మాణ పనులకు అవసరమైన పరికరాలు, సామగ్రి అంతా సిద్ధంగా ఉందని వివరించారు.

విద్యార్థుల హాస్టల్ భవనాలను, డైనింగ్ గదులను కూడా కలెక్టర్ పరిశీలించారు. 27వ తేదీకి వీటి నిర్మాణం పూర్తిచేయగలమని నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు. లెక్చర్ హాలులో ఇంటరాక్టివ్ ప్యానల్, స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కళాశాలకు నీటి సరఫరాపై కలెక్టర్ ఆరా తీశారు. ఇప్పటికే బోర్లు వేశామని, నెలాఖరుకల్లా నీటిసరఫరా పనులు పూర్తవుతాయని ఇంజనీర్లు వివరించారు. వైద్య కళాశాలలో ప్రవేశానికి నిర్మించనున్న రహదారిపై కలెక్టర్ ప్రశ్నించగా, రోడ్డు నిర్మాణానికి అంచనాలు రూపొందించామని డిఇ కుమార్ చెప్పారు. ఈ పర్యటనలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.పద్మలీల, ఎపిఎంఎస్‌ఐడిసి డి.ఇ. కుమార్, వైద్య కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్లపై ఎంపిడిఒకు ఫిర్యాదు

ప్రజాశక్తి - పూసపాటిరేగ

మండలంలోని కోనాడ సచివాలయానికి చెందిన ముగ్గురు వాలంటీర్లపై ఆ గ్రామానికి చెందిన శ్రీను వెంకటలక్ష్మి, పేరావు ఆదిలక్ష్మి, బండారు రాజు మంగళవారం ఎంపిడిఒ జి.రామారావుకు ఫిర్యాదు చేశారు. అమ్మఒడి డబ్బులు పడలేదని, ఎప్పుడు పడతాయని వాలంటీర్ జి.జ్యోతి, ఆదాపాక దేవులను అడిగితే వేధిస్తారా అడిగారా? అంటూ తమపై దుర్భాషలాడి దురుసుగా ప్రవర్తించారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై సంబంధిత వాలంటీర్లను పిలిచి విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వాలంటీర్లు పై చర్యలు తీసుకుపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆవేదన వ్యక్తం చేశారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ కేశవరావు

ఘనంగా నెల్సన్ మండేలా జయంతి

ప్రజాశక్తి- శృంగవరపుకోట

దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా 105వ జయంతిని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు మాట్లాడుతూ జాతి వివక్ష వ్యతిరేక ఉద్యమకారుడు, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ సాయుధ విభాగం అధ్యక్షుడుగా మంచి గుర్తింపును పొందారన్నారు. జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో జరిగిన మారణకాండకు సంబంధించి 26 సంవత్సరాల పాటు జైలు శిక్షను అనుభవించిన ఉద్యమ నాయకుడని అన్నారు. ప్రపంచ నాయకుల్లో నల్లజాతి సూర్యుడిని మండేలా గురించి వివరించారు. మహాత్మా గాంధీ బోధించిన శాంతియుత విధానాలు, అహింస, శత్రువును సంస్కార యుతంగా ఎదుర్కొనే పద్ధతి అతనికి ఎంతో స్ఫూర్తినిచ్చేయని మండేలా అనేకసార్లు చెప్పారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం రమేష్ కుమార్, కోఆర్డినేటర్ డాక్టర రవీంద్రనాథ్, వలిఖాన్, తెలుగు అధ్యాపకులు రేచర్ల శ్రీలక్ష్మి, కెమిస్ట్రీ లెక్చరర్ పి భాస్కర్, చరిత్ర ఉపన్యాసకులు చల్లా శ్రీనివాసరావు, పొలిటికల్ సైన్స్ ఉపాధ్యాయులు బి సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యంతో ఆరోగ్యకరమైన పంటలు

ప్రజాశక్తి - వంగర

ప్రకతి సేద్యంతో ఆరోగ్యకరమైన ఔషధగుణాలు కలిగిన పంటలు పండించవచ్చని ఎఒ టి.కన్నబాబు అన్నారు. మంగళ వారం మండలంలోని కె.కొత్తవలస గ్రామ పరిధిలో ప్రకృతి సేద్యం రైతు పెంకి గౌరీశ్వరరావుకు చెందిన దేశవాళీ వరి నారుమడి కోసం తయారు చేసిన 200 లీటర్ల ద్రవ జీవామృతం పరిశీలించి తయారీ విధానం అడిగితెలుసుకున్నారు. ప్రకృతిసేద్యం వల్ల పంటభూమి సారవంతమవుతుందన్నారు. రైతుకు పెట్టుబడులు కూడా తగ్గుతాయన్నారు. రైతులు మోతాదుకు మించి రసాయన ఎరువులు పురుగుల మందులు వాడటం వల్ల పెట్టుబడి పెరిగి పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక తీవ్రనష్టం వాటిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పర విఎఎ శివ, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్, రైతులు పాల్గొన్నారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి- శృంగవరపుకోట

పట్టణంలోని ఆర్‌టిసి డిపో ఆవరణంలో ఆర్‌టిసి డిఎం కె రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది మంగళవారం సిఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రమేష్ మాట్లాడుతూ ఆర్‌టిసి సిబ్బందిని ప్రభుత్వంలో విలీనం చేసినందుకు, హైయర్ పెన్షన్ సదుపాయం, ఇతర సౌకర్యాలు కల్పించినందుకు సిఎంకు కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్, గ్యారేజ్, ఆఫీస్, సెక్యూరిటీ సిబ్బంది, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు

ప్రజాశక్తి - బొబ్బిలిరూరల్

మండలంలోని శివడవలస పంచాయతి సర్పంచ్ వెంగళ లక్ష్మిరాణి విద్యుత్ శాఖ వృద్ధునిచే విద్యుత్ మరమ్మత్తు పనులు చేయిస్తున్నందుకు అధికారులపై మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ తమ గ్రామంలో 1964లో విద్యుత్ సరఫరా చేపట్టారాని అప్పటి నుండి పంచాయతికి జూనియర్ లైన్‌మ్యాన్ నియమించక పోవడంతో వీధి దీపాలు మార్చినప్పుడల్లా సర్పంచులే గ్రామంలో యువకులచేత మార్పించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం తాను సర్పంచ్‌గా ఇదే పని చేస్తున్నానని కానీ మరమ్మత్తుల సమయంలో పంచాయతికీ లైన్‌మ్యాన్ లేకపోవడంతో 76 సంవత్సరాలు గల భవిరిపూడి చిరంజీవులచే విద్యుత్ శాఖ వారు మరమ్మతు పనులు చేయించారని ఈ విషయమై తాను చిరంజీవి మరమ్మత్తులు చేస్తున్న ఫోటోతో సహా మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశానన్నారు. చిరంజీవులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు భాధ్యత వహిస్తారని ఆమె ఈ సందర్భంగా ప్రశ్నిస్తూ ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.



స్తంభంపై పనిచేస్తున్న చిరంజీవులు

విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు

ప్రజాశక్తి- డెంకాడ

ఎంవిజిఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎఫ్‌వైఎఫ్‌పీ బృందాలు, విజ్ఞాన విహార రెసిడెన్షియల్ స్కూల్, శ్రీ సరస్వతి విద్యా విహార సంయుక్తంగా మండలంలోని గుడిలోవలో విద్యార్థులకు పెయింటింగ్ పోటీ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.ఆర్ శంకర్ చీలా, సుమారు 600 మంది విద్యార్థులకు సాంప్రదాయ జ్ఞానం ప్రాముఖ్యత, పట్టణ పచ్చదనం, శక్తి, నీటి వినియోగం ఆప్టిమైజ్ చేయడం, మిషన్ లైఫ్‌లో భాగంగా జీవనశైలి యొక్క స్థిరమైన అంశాన్ని అవలంబించడంపై శిక్షణ ఇచ్చారు. ఇంటరాక్టివ్ సెషన్‌లో భాగంగా, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తగ్గింపు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లకు పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాల వాడకం, బాధ్యతాయుతమైన పర్యాటకం, మూలం వద్ద వ్యర్థాలను వేరు చేయడం, జీవవైవిధ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంవిజిఆర్ ఇంఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వైఎంసి శేఖర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎన్ షణ్ముఖ్‌రావు, ఎన్ఎస్-ఎస్, ఎఫ్‌వైఎఫ్‌పి వాలంటీర్లు పూర్ణ, భరత్, భాస్కర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రవీంద్ర భారతిలో పెట్టుబడి వేడుకలు

ప్రజాశక్తి- శృంగవరపుకోట

పట్టణంలోని స్థానిక రవీంద్ర భారతి పాఠశాలలో మంగళవారం పెట్టుబడి వేడుకలను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ లోవరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ పిల్లలలో నాయకత్వ లక్షణాలను తెలుపుతూ పిల్లలు వారి వారి విధులను సక్రమంగా నిర్వహించుకోవాలన్నారు. అనంతరం పిల్లలతో ఎన్నుకోబడిన ఎస్‌పిఎల్, ఏఎస్‌పిఎల్, కెప్టెన్, వైస్ కెప్టెన్, సెక్రెటరీస్ సంబంధించిన బ్యాడ్జీలను బహూకరించారు. ప్రిన్సిపాల్ శివ కుమార్ కార్యక్రమం గురించి వివరించి పిల్లలను అభినందించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గారావుకు విశిష్ట ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి- శృంగవరపుకోట

సర్వేజనా సుఖినోభవంతు సోషల్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆరవ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య కళా నిలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన రిటైర్ హెడ్ కానిస్టేబుల్ జక్కం దుర్గారావుకు విశిష్ట ప్రతిభా పురస్కారం లభించిందని ఆయన మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేజన సుఖినోభవంతు సోషల్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ సంస్థ వ్యవస్థాపకులు ఈ. ఎస్. సూర్యనారాయణ మాస్టారు సంస్థ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం క్రీడారంగం, ఆధ్యాత్మిక రంగం, సేవారంగం, కళారంగాల్లో ప్రతిభను కనబరిచిన వారికి విశిష్ట ప్రతిభ పురస్కారాలు అందజేస్తారని అందులో భాగంగా ఈ సంవత్సరం తనకు వచ్చిందని చెప్పారు. హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ వి. చంద్రకుమార్ చేతుల మీదగా జగ్గారావుకు ఈ విశిష్ట సేవ పురస్కారం అందజేశారని అన్నారు. పట్టణానికి చెందిన జక్కం దుర్గారావుకు విశిష్ట సేవా పురస్కారం రావడం పట్ల పట్టణంలోని పలు సేవా సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

ముంచుకొస్తున్న వరద ముప్పు

- ముంపు గ్రామాలలో రక్షణ గోడ నిర్మిస్తామన్న హామీలు గాలికి
- నేటికీ ఊసెత్తని పాలకులు
- ఆందోళనలో నదీ తీర గ్రామాల ప్రజలు

ప్రజాశక్తి- వంగర

మండలంలోని కొప్పర, కొండచాకరాపల్లి, గీతనాపల్లి గ్రామాలు సువర్ణముఖి నది ఒడ్డున ఉన్నాయి. చాలాసార్లు వరదలు వచ్చినప్పుడు ఆయా గ్రామాలలో పంట పొలాలు, పాఠశాలలు నీట మునగడంతో పాటు, గ్రామల చుట్టూ వరద నీరు చేరి ఇళ్లల్లో వరద నీరు చొరబడడటంతో ప్రజలు రాత్రింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా ఏదో ఒక చోట ఇళ్ల పై కప్పులపై చేరి ప్రాణాలు అరచేతిలో పట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడిపిన ఘటనలు ఉన్నాయి. అలాంటి సందర్భాలలో ముంపు బారిన పడిన బాధితులను పరామర్శించడం కోసం పర్యటనలకు వచ్చిన ప్రజా ప్రతినిధులు కొప్పర, కొండచాకరాపల్లి గ్రామాలకు వరద ముంపు లేకుండా గ్రామాలకు ఆనుకొని రక్షణ గోడ నిర్మించేందుకు చర్యలు చేపడతామని హామీలు ఇచ్చారు. కానీ ఇప్పటికీ ఆ దిశగా అడుగులు వేయకపోవడంపై ఈ ఏడాది కూడా వరదలు వస్తే వరద ముంపు తప్పదని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ముంపునకు గురైన కొప్పర్ల గ్రామం (ఫైల్)

ఈ ఏడాది ఇంత వరకు వర్షాలు తక్కువగా కురవడం వల్ల సువర్ణముఖి నదిలో నీరు తక్కువగానే ప్రవహిస్తుంది. వరద ఉధృతి లేనందున ఇప్పటివరకు ఎటువంటి ఇబ్బందీ లేదు. అయితే ఈ నెలలో రుతుపవనాలు ప్రవేశించడంతో అడపా దడపా వర్షాలు ప్రారంభమయ్యాయి. గత రెండు రోజులుగా వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ఏ సమయంలోనైనా వరద వచ్చే అవకాశం ఉంది. గతంలో అనేక సార్లు సువర్ణముఖి నదిలో వరద ఉధృతి పెరిగి కొప్పర, కొండచాకరాపల్లి, గీతనాపల్లి గ్రామాలపై విరుచుకుపడటంతో ఆయా గ్రామాల్లోని పాఠశాలలతో సహా ఇళ్లలో వరద నీరు చుట్టూ ముట్టి రాకపోకలకు పూర్తిగా అంతరాయం ఏర్పడింది. ఆయా సందర్భాల్లో ఆ మూడు గ్రామాల ప్రజలకు బయట గ్రామాలతో సంబంధాలు తెగిపోయిన పరిస్థితి ఏర్పడింది. అటువంటి విపత్కర సమయంలో గర్భిణులు, రోగులు వృద్ధులు, చిన్న పిల్లలు, ప్రజలు అనేక ఇబ్బందులు పడిన సంఘటనలు ఇంకా కళ్లముందు కదలాడుతూనే ఉన్నాయి. వాటిని తలుచుకొని ఇప్పటికీ కూడా ఆయా గ్రామాల్లో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారు.

పంట పొలాలకూ తప్పని నష్టం

సువర్ణముఖి నది ఎప్పుడైనా ఉధృతంగా ప్రవహిస్తుందంటే చాలు నదీ తీర గ్రామాలైన కొప్పర, కొండచాకరాపల్లి, గీతనాపల్లి గ్రామాల పంట పొలాలుకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. వరద ఉధృతి వల్ల నీరుతో పాటు ఇసుక మేట్లు వేయడంతో పొలంలో ఉన్న పంటంతా నేలపాలై రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతుంటారు. కాగా వరదకు ఇళ్లల్లో ఉన్న ఆస్తిని కూడా నష్టపోతున్నారు. ఆయా గ్రామస్తులతో పాటు మండలంలోని వివిధ డిపార్టుమెంట్ల అధికారులు కూడా వారిని సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు నానా ఇబ్బందులు పడుతుంటారు. ఇంత జరుగుతున్నా ఆ గ్రామాలు ముంపు బారిన పడకుండా ఉండేందుకు రక్షణ గోడ నిర్మించడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని తమ గ్రామాలు ముంపు బారిన పడకుండా శాశ్వత పరిష్కారం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

భయంగానే ఉంది

గతేడాది వరద వచ్చినప్పుడు మా గ్రామం చుట్టూ నీరు చేరడంతో పాటు మా ఇల్లు ముంపునకు గురైంది. అప్పుడు మేము బ్రతుకుతాం అనుకోలేదు. ఎలాగో ప్రాణాలతో బయటపడ్డాం. వర్షం పడితే ఎప్పుడైనా వరద వచ్చే అవకాశం ఉంది. అందువల్ల భయంగానే ఉంది.

కుప్పిలి కర్రమ్మ, రెల్లి వీధి కొప్పర గ్రామం.

చర్యలు చేపట్టాలి

ఏటా వరద వచ్చినప్పుడల్లా గ్రామస్తులుమంతా ఇబ్బందులు పడుతున్నాం. గ్రామంలోకి వరద నీరు రాకుండా సమస్యను దృష్టిలో పెట్టుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టాలి.

బెవర గోపాల నాయుడు , కొండచాకరాపల్లి గ్రామం

'జగనన్న సురక్ష'ను వినియోగించుకోవాలి : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - నెల్లిమర్ల

జగనన్న సురక్షను వినియోగించుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ పి. సురేష్‌బాబు కోరారు. మంగళవారం రామతీర్థం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులకు అవసరమైన ధ్రువ పత్రాలు సచివాలయం ద్వారా ఇచ్చి తద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంబళ్ళ సుధారాణి, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సలహా మండలి సభ్యులు అంబళ్ళ శ్రీరాములు నాయుడు, రామ తీర్థం సర్పంచ్ కంచరాపు సూర్య కళ, దన్నాన పేట సర్పంచ్ గేదెల చిరంజీవి, ఎంపిడిఒ జి.గిరిబాల, డిప్యూటి తహసీల్దార్ డి. శైలజ, నాయకులు తర్లాడ దుర్గారావు, తాటిపూడి ఎరకయ్య తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీలో

అర్హులకు జగనన్న సురక్షతో మేలు జరుగుతుందని నగర పంచాయతి ఛైర్‌పర్సన్ బంగారు సరోజినీ అన్నారు. మంగళవారం నగర పంచాయతీ పరిధిలో గాంధీ నగర్ కాలనీ 6వవార్డు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం కౌన్సిలర్ జానా సంధ్యారాణి, సీనియర్ వైసిపి నాయకులు విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జాన ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకర్రావు వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు, పట్టణ వైసిపి అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు, నగర పంచాయతీ కమిషనర్ పి. బాలాజీ ప్రసాద్, రెవెన్యూ, అగ్రికల్చర్ సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు, టిడిపి కౌన్సిలర్ మజ్జి అన్నపూర్ణ, పాల్గొన్నారు.

డెంకాడ: అర్హతే ప్రమాణకంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి బంటుపల్లి వెంకట వాసుదేవరావు తెలిపారు.

నెల్లిమర్ల: ధ్రువపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సురేష్‌బాబు

మండలంలో బంటుపల్లి, గుణుపూర్ పేట సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నాలుగేళ్ల వైసిపి పాలనలో ఒక్కొక్క కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరివంచారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బద్దుకొండ లక్ష్మి, వైస్ ఎంపిపి కూరాకుల అనిత, ఎంపిడిఒ డిడి స్వరూప రాణి, తహశీల్దార్ పి. ఆదిలక్ష్మి, గుణుపూర్ పేట ఎంపిటిసి రమా, సర్పంచులు చిక్కాల జనార్దన్ రావు, పైల ముత్యాలరావు, మహంతి సత్యం, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

బొబ్బిలి: జగనన్న సురక్షతో ప్రజల వద్దకు పౌర సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. గొల్లపల్లిలో మంగళవారం జగనన్న సురక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్షతో ఒక్కరోజులోనే 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిసన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ, కమిషనర్ శ్రీనివాసరావు,పాల్గొన్నారు.

బొబ్బిలిరూరల్: పైసా ఖర్చు లేకుండా ప్రజల ఇంటి ముంగిటకే ధ్రువపత్రాలను తమ ప్రభుత్వం అందజేస్తుందని ఎమ్మెల్యే ఎస్వీసిహెచ్ అప్పలనాయుడు అన్నారు. మంగళవారం కలవరాయి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిహెచ్ బొడ్డవలసలో ఎంపిపి శంబంగి లక్ష్మీ, వేణుగోపాలనాయుడు పాల్గొని ప్రభుత్వం మంజూరు చేసిన 11 రకాల ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ పి.శేష శైలజ, జెడ్‌పిటిసి సంకిలి శాంతకుమారి, తహశీల్దార్ రాజేశ్వరరావు, మండల జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, డిటి గౌరీ శంకర్రావు, ఎంపిడిఒ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెరక ముడిదాం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తున్నామని ఎంపిడిఒ ఎం. రత్నం తెలిపారు. మంగళవారం మెరక ముడిదాంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యరకమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎస్‌వి రమణ రాజు, కోట్ల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులకు సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని మామిడిపల్లి, ధర్మవరం గ్రామ సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం అర్హులకు మంజూరైన ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, మండల పార్టీ ప్రెసిడెంట్ మోపాడ కుమార్, జెసిఎస్ ఇంచార్జీ వాకాడ సతీష్, మామిడిపల్లి సర్పంచ్ చిట్టిపోలు మంగ, రమణ, ఎంపిటిసి గుమ్మడి సన్యాసప్పుడు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏడు అడుగుల కొండచిలువ హతం

ప్రజాశక్తి- మెరకముడిదాం

మండలంలోని బైరిపురంలో అయ్యప్ప స్వామి కోవెల సమీపంలో మంగళవారం గ్రామానికి చెందిన రైతు తాడ్డి సింహాచలం ఏడు అడుగుల కొండ చిలువను హత మార్చాడు. రైతు ఉదయం ఐదు గంటల ప్రాంతంలో తమ కళ్లానికి వెళ్తుండగా కోవెల వెనుక భాగము నుండి కొండ చిలువ రావటం గమనించి వెంటనే దగ్గర్లో ఉన్న కర్రను తీసుకొని దానిని హత మార్చాడు. ఈ కొండ చిలువను చూసేందుకు గ్రామస్తులు ఎగబడ్డారు.

కెజిబివిలో వికలాంగుల గుర్తింపు సర్వే

ప్రజాశక్తి- బాడంగి

కెజిబివిలో వికలాంగు పిల్లల గుర్తింపు సర్వే మంగళవారం జరిగింది. ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించి, వారి సమగ్ర వివరాలను నమోదు చేయటానికి సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ రూపొందించిన 'ప్రశస్త్' యాప్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా బాడంగి స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు మాట్లాడుతూ మండలంలో 90 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించామన్నారు. ఇంతవరకూ 80 మంది ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఈ యాప్‌ను డౌన్లోడ్ చేసుకున్నారని చెప్పారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల సర్వే ఈ నెల 28వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ ప్లే స్టోర్ నుంచి ప్రశస్త్ యాప్ డౌన్లోడ్ చేసుకుని, రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ యాప్ లో 21 రకాల వైకల్యాలు గల ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించేందుకు వీలుగా 64 ప్రశ్నలను పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ఎస్ఒ,పాల్గొన్నారు.

భోగాపురం: సమగ్ర శిక్ష జిల్లా అధికారుల ఆదేశాల మేరకు జూలై 17 నుండి 28 వరకు పాఠశాలల్లో ఉపాధ్యాయులందరూ 'ప్రశస్థ' యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎంఇఒ ఎం.రమణమూర్తి, బి. చంద్రమౌళీలు తెలిపారు. ప్రశస్థ యాప్‌లో స్క్రీనింగ్ చేయడం వల్ల ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, రాయితీలు, వికలాంగులకు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐఇఆర్‌పి రమణరాజుతో పాటు ఉపాధ్యాయులు ఉదయలక్ష్మి, రోహిణి, ఆదర్శ పాఠశాల, రెడ్డికంచేరు ఉన్నత పాఠశాల లు సందర్శించి అందరితో ప్రశస్త రిజిస్ట్రేషన్ చేయించి వికలాంగుల వివరాలు పొందుపరచాలని తెలియజేశారు.

పనులను పరిశీలిస్తున్న ఎంఇఒ

నాడు-నేడు పనుల పరిశీలన

వేపాడ : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు రెండో విడత పనులను ఎంఇఒ పి. బాలభాస్కరరావు మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నాడు నేడు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం వల్లంపూడిలోని ఫిజియోథెరిపి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు వల్లి, సిఆర్‌పి లక్ష్మీ, రాంప్రసాద్ పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి- కొత్తవలస

మండలంలోని కొత్తవలస-3 (బలిఘట్టం) గ్రామ సచివాలయ నూతన భవనాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారన్నారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మూకల కస్తూరి, ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు గొరపల్లి శివ, పంచాయతీరాజ్ ఛానల్ ఇన్చార్జ్ మెరపల సత్యనారాయణ, కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, వైస్ సర్పంచ్ పెనగంటి మంగవేణి, పెనగంటి చెల్లయ్య, ఆదిరెడ్డి అప్పన్న, ఆదిరెడ్డి భారతి, వార్డు సభ్యుల కుమారి, ఏడుకొండలు రఘు, మాధవరావు, వెంకన్న పాత్రుడు లంక సూరిబాబు, కాటకాపల్లి సర్పంచ్ పీతల కృష్ణ, వెల్డింగ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు వీడ్కోలు

ప్రజాశక్తి- బాడంగి

స్థానిక సామాజిక ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు మంగళవారం సిబ్బంది ఘనంగా సత్కరించారు. బదిలీపై బొబ్బిలి వెళ్లిన ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజా రమేష్, పెరుమాళి పిహెచ్‌సి ఆయుర్వేదం వైద్యలు శ్రీనివాస్, నలుగురు స్టాఫ్‌నర్స్ వేరువేరు ఆసుపత్రులకు బదిలీ పై వెళ్లిపోయారు. వీరందరికీ సత్కారం చేశారు. ఈ సందర్భంగా నూతన సూపరింటెండెంట్ కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ బాడంగి సిహెచ్‌సిలో ఉద్యోగులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలు మెప్పు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యలు పెద్దింటి నాగేశ్వరావు, ఎఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

వంగర: మండలంలోని అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంతవరకు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన హెచ్ఎం రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు రాములు, సిమ్మన్న, అచ్యుత్ కుమారి, ఉమాదేవి బదిలీపై వెళ్లడంతో వారం దరికీ పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు ఖండాపు జగదీశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం సాలువాలతో ఘనంగా సన్మానించి పుష్ప గుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

బాడంగి: వీడ్కోలు పలుకుతున్న ఉద్యోగులు

భవిష్యత్తు టిడిపిదే: నాగార్జున

ప్రజాశక్తి- గరివిడి

రానున్న ఎన్నికల్లో గేలేచేది టిడిపి అని చీపురపల్లి నియోజకవర్గ ఇంఛార్జి కిమిడి నాగార్జున అన్నారు. మంగళవారం చీపురుపల్లి టిడిపి కార్యాలయంలో గరివిడి, చీపురుపల్లి మండలాలల్లోని క్లస్టర్ ఇంఛార్జిలు, యూనిట్ ఇంఛార్జిలు, బూత్ ఇంఛార్జిలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫ్యాక్షన్ సంస్కృతిని ప్రశాంతమైన ఉత్తరాంధ్ర జిల్లాలకు కూడా తీసుకు వచ్చి సామాన్య ప్రజానీకాన్ని భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. టెలిగ్రామ్, మన టిడిపి యాప్, ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్ పై నాయకులు దృష్టి పెట్టాలిని కోరారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపిని బంగాళాఖాతంలో కలపడం ఖాయమన్నారు. ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటర్ల తనిఖీ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్‌లు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, పైల బలరాం, సారేపాక సురేష్ బాబు, బలగం వెంకట రావు, రెడ్డి గోవింద బాబు, మహంతి రమణ మూర్తి, శనపతి శ్రీను, రౌతు నారాయణరావు, దన్నాన సూరపనాయుడు, మన్నె పూరి సూర్యనారాయణ, మీసాల నవీన్ కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కిమిడి నాగార్జున

పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ గిరిబాల

గ్రామాల్లో ఎంపిడిఒ పర్యటన

ప్రజాశక్తి - నెల్లిమర్ల

గ్రామాల్లో ఎంపిడిఒ జి. గిరిబాల పర్యటించి జగనన్న సురక్ష, నాడు నేడు పనులు పరిశీలించారు. మంగళవారం ఆమె తంగుడుబిల్లి, తమ్మాపురం గ్రామాల్లో పర్యటించి జగనన్న సురక్ష కార్యక్రమం, ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న నాడు నేడు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో అర్హులైన వారిని గుర్తించి వారికి అవసరమైన ధ్రువ పత్రాలకు ఎంపిక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాడు నేడు పనులు వేగవంతం చేయాలని సకాలంలో పనులు చేస్తే బిల్లులు కూడా సకాలంలో మంజూరవుతాయని స్పష్టం చేశారు.

పర్యావరణాన్ని సంరక్షిద్దాం

రాంభద్రపురం : మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షిద్దామని రోటరీ క్లబ్ అధ్యక్షులు జెసి రాజు అన్నారు. మంగళవారం నాయిడువలస పాఠశాలలో విద్యార్థులచే ఆయన మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహించగా విద్యార్థులు కొబ్బరి, సపోటా మొక్కలను నాటారు. ప్రతి విద్యార్థి వారి వారి జన్మదినం సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో గాని, ఇంటి వద్ద ఖాళీ స్థలాల్లో తప్పని సరిగా మొక్కను నాటి వాటిని పరిరక్షించాలని సూచించారు. రెడ్డి వేణు, రాజ శేఖర్, రవి విద్యార్థులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SARITA RANI PATRA**, W/o. Prema Chendra Patnaik, Resident of Mouli Vihar, Flat No.304 in second floor, Near Bangaramma Temple, VUDA Colony, Vizianagaram District-535003. my name was mistakenly written in my husband's passport as **SARITHA RANI PATRO** but my correct name is **SARITA RANI PATRA** as per Aadhaar.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE, VIZIANAGARAM
I.P.NO.6/2023

Between:-
Jampa Ramu, S/o. Late Sanyasi, Hindu, aged about 56 years, residing at Door No.10-2, Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District. ......Petitioner
And
JAMPA SAMBA & 24 OTHERS.
......Respondents

1. Jampa Samba, S/o. Pydiyya, Hindu, aged about 45 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
2. Barnala Suryanarayana, S/o. Satyam, Hindu, aged about 45 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
3. Muppidi Sai, S/o. Satyanarayana, Hindu, aged about 40 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
4. Sarampati Appa Rao, S/o. Ramulu, Hindu, aged about 40 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
5. Bandapu Mallayya, S/o. Chinnayya, Hindu, aged about 40 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
6. Bandapu Ugadi, W/o. Ramulu, Hindu, aged about 50 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
7. Nemmadi Neelamma, D/o. Pydiyya, Hindu, aged about 40 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
8. Nemmadi Tulasi, D/o. Tavudu, Hindu, aged about 40 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
9. Amadala Adinarayana, S/o. Appalaramudu, Hindu, aged about 50 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
10. Buttala Rammurthy, S/o. Sanyasi, Hindu, aged about 60 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
11. Vedullavalasa Siva, S/o. Rama Rao, Hindu, aged about 35 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
12. Vedullavalasa Bhaskara Rao, S/o. Sanyasappanna, Hindu, aged about 55 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
13. Yamakoti Ramulamma, W/o. Latchumu, Hindu, aged about 60 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
14. Nemmadi Taviti Naidu @ Bambudu, S/o. Ramunaidu, Hindu, aged about 60 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
15. Madapana Ramalakshmi, W/o. Boddudu, Hindu, aged about 50 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
16. Kona Lakshminarayana, S/o. Satyam, Hindu, aged about 45 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
17. Pisini Ramunaidu, S/o. Pydithalli, Hindu, aged about 45 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
18. Barnala Chinnari, D/o. Mallappadu, Hindu, aged about 50 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
19. Meesala Appalanaidu, S/o. Tavudu, Hindu, aged about 40 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
20. Mannepuri Eswara Rao, S/o. Samba, Hindu, aged about 40 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
21. Pilla Samba, S/o. Pydithalli, Hindu, aged about 50 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
22. Kona Appalanaidu, S/o. Suryanarayana, Hindu, aged about 50 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
23. Kaparothu Eswara Rao, S/o. Venkataswamy, Hindu, aged about 60 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
24. Damarasingi Ramu @ Chakali Ramu, S/o. Chinaramudu, Hindu, aged about 40 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.
25. Varri Ramesh, S/o. Trinadha, Hindu, aged about 35 years, Residing at Vedullavalasa Village, Garividi Mandal, Vizianagaram District.

GENERAL NOTICE

Please take notice that the above named petitioner filed an application before the Hon'ble Senior Civil Judge's Court, Vizianagaram to declare him as Insolvent. That the said I.P. is posted for appearance of you at **10-30 A.M. on 01/08/2023** before the above said court and if you want to contest the matter you may do so either in person or by a duty instructed pleader and if you fail to show cause the matter will be decided in your absence and exparte.

(By order of the Court)

MAJJI NARASINGA RAO,
Advocate, Teacher's Colony,
GARIVIDI, Cell 94404 25672